క్లుప్తంగా

గోదాం నిర్మాణానికి తీర్మానం



ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి సొసైటీ పరిధిలోని మాచాపూర్, లక్ష్మాపూర్ గ్రామాల్లో వంద టన్నుల గోదాం నిర్మాణానికి తీర్మానం చేసినట్లు సొసైటీ కార్యదర్శి విశ్వనాథం తెలిపారు. సొసైటీ పాలకవర్గ సమావేశాన్ని చైర్మన్ నర్సింలు అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. లింగారెడ్డిపేట గోదాముకు ప్రహరీ నిర్మాణానికి సైతం తీర్మానం చేశామన్నారు. డైరెక్టర్లు గోపి, ప్రకాశ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లకు అవగాహన



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): తహసీల్ కార్యాలయంలో ఓటర్లకు ఈవీఎంలపై తహసీల్దార్ మహేందర్‌కుమార్ అవగాహన కల్పించారు. ఓటు వేసే విధానాన్ని వివరించారు. డీటీ సంగమేశ్వర్, గిర్దావార్ శ్రీనివాస్, సిబ్బంది శ్రీకాంత్, ఆయా పార్టీల నాయకులు గోపి, సురేందర్, బాలరాజు, రజాక్, ఓటర్లు పాల్గొన్నారు.

అర్ధమండల దీక్ష ప్రారంభం



బాన్సువాడ రూరల్: మండలంలోని తాడ్కోల్ భక్త మార్కండేయ మందిరంలో సోమవారం అర్ధ మండల దీక్షలు ప్రారంభమయ్యాయి. పలువురు భక్తులు మాలవేసుకొని ప్రత్యేక పూజలు చేశారు. కొన్నేళ్లుగా గ్రామంలో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో దీక్షలు కొనసాగుతున్నాయని వారు తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాస్, చిరంజీవి, మహేశ్, విఠల్, విష్ణువర్ధన్, వాసుదేవ్, ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



బాన్సువాడ రూరల్: మండలంలోని కొత్తాబాది మోడల్ స్కూల్‌కు చెందిన ముగ్గురు విద్యార్థినులు గణితఫోరం స్టేట్ టాలెంట్ టెస్ట్‌కు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఫకీరయ్య తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం సాధించిన ఎస్ ఐశ్వర్య, వి వైష్ణవి, ఓ సౌమ్యకు ధ్రువీకరణ పత్రాలతోపాటు బహుమతులను అందజేసి అభినందించారు.

పాఠశాల ఆకస్మిక తనిఖీ



బాన్సువాడ రూరల్: మండలంలోని కొయ్యగుట్ట మండల పరిషత్ పాఠశాలను మండల విద్యాధికారి నాగేశ్వరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని, విద్యార్థులు డ్రాపౌట్ కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజనం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చదువులో వెనుకబడిన వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

బీరువా బహూకరణ



కామారెడ్డి అర్బన్: కామారెడ్డి పట్టణ పరిధిలోని దేవునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు మీనాభూషణ్ పాఠశాలకు పుస్తకాల బీరువాను బహూకరించారు. రోటరీ క్లబ్ సభ్యురాలైన మీనాభూషణ్ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాలకు పుస్తకాల బీరువా బహూకరించడంతో హెడ్‌మాస్టర్ గంగాకిషన్ ఆమెను అభినందించారు. కార్యక్రమంలో రోటరీ గవర్నర్ బి.శంకర్‌రెడ్డి, రోటరీ కామారెడ్డి శాఖ అధ్యక్షుడు పి.సత్యం, కార్యదర్శి పి.రాజనర్సింహరెడ్డి, కోశాధికారి సుధాకర్, ఉపాధ్యాయులు, రోటరీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ముమ్మరంగా చెరుకు క్రషింగ్

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండలంలోని అడ్లూర్‌ఎల్లారెడ్డి గాయత్రి షుగర్స్ ఫ్యాక్టరీలో చెరుకు క్రషింగ్ ముమ్మరంగా కొనసాగుతోంది. ఆదివారం నాటికి 2లక్షల 33వేల 533 టన్నుల క్రషింగ్ జరిగినట్లు ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్‌రావు తెలిపారు.

నేడు సర్వసభ్య సమావేశం

భిక్కనూరు : మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో అనంత్‌రావు తెలిపారు. ఉదయం 11 గంటలకు ఎంపీపీ జాంగారి గాలిరెడ్డి అధ్యక్షతన సమావేశం ప్రారంభమవుతుందని, సభ్యులు, అధికారులు హాజరు కావాలని కోరారు.

అభివృద్ధి పనులకు పెద్దపీట

- ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి
- జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు



ఒడ్డేపల్లిలో వైకుంఠధామాన్ని ప్రారంభిస్తున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు

నిజాంసాగర్(జుక్కల్): సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనులకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు తమవంతు కృషి చేయాలని సూచించారు. సోమవారం నిర్వహించిన జుక్కల్ మండల పరిషత్ సమావేశాన్ని ఎంపీపీ యశోద అధ్యక్షతన నిర్వహించగా, ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో తా గునీటి సమస్య తలెత్తకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో డ్రైనేజీలు, సీ సీ రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పా టించేలా సంబంధింత శాఖ అధికారులు కృషి చే యాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించని పలుశాఖల అధికారుల పనితీరుపై ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. అన్ని మండల కేంద్రాల్లో సెంట్రల్ లైటింగ్ పనులను త్వరలో ప్రారంభించాలని ఆర్‌అండ్‌బీ అధికారులను ఆదేశించారు. ఐదేళ్లలో సర్పంచులు ఎంతో సేవ చేశారని, మరోమారు గ్రామాలకు సేవ చేసే భాగ్యాన్ని సర్పంచులు దక్కించుకోవాలన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ లక్ష్మీబాయి, ఎంపీడీవో నరేశ్, ఎంపీవో యాదగిరి సర్పంచులు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం

నిజాంసాగర్(జుక్కల్): ఆరు గ్యారంటీ పథకాలను సీఎం రేవంత్‌రెడ్డి కచ్చితంగా అమలుచేసి తీరుతారని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అన్నారు. సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన రోజునే రెండు గ్యారంటీలను అమలు చేశారన్నారు. మండలంలోని ఒడ్డేపల్లిలో వైకుంఠధామాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాపాలన దరఖాస్తులు ఆన్‌లైన్ పూర్తకావడంతో పథకాల అమలుకు కమిటీ నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. ప్రజా సమస్యలు పరిష్కారానికి శాఖల వారీగా అధికారులు బాధ్యతాయుతంగా ప ని చేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రె స్ నాయకులు జయప్రదీప్, ఏలే మల్లికార్జున్, ప్ర జా పండరి, బొజ్జ అంజయ్య, రాజారాం, బసప్ప, అనీస్ తదితరులు పాల్గొన్నారు.



జుక్కల్ మండల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

రైతువేదిక ప్రారంభం

మద్నూర్(జుక్కల్): రైతుల అభ్యున్నతి కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంరారావు అన్నారు. మండలంలోని కోడిచిరలో రైతువేదిక భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల మేలు కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలను పాటించి రైతులు అధిక దిగుబడులు సాధించాలన్నారు. సాగులో ఆధునిక పద్ధతులపై దృష్టి సారించాలని సూచించారు. అనంతరం గ్రామంలో రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన తాగునీటి ట్యాంకును ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ సంతోష్‌పటేల్, నాయకలు సంగమేశ్వర్, రమేశ్‌పటేల్, హన్మంత్‌యాదవ్, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో బీఆర్‌ఎస్ కౌన్సిలర్ చేరిక



షబ్బీర్ అలీతో వేణు, నాయకులు

కామారెడ్డి టౌన్: పట్టణంలోని 24వ వార్డు కౌన్సిలర్ ఇల్లందుల లతతోపాటు ఆ వార్డు బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి ఇల్లందుల వేణు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సమక్షంలో సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా షబ్బీర్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. డీసీసీ అధ్యక్షుడు కై లాస్ శ్రీనివాస్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, నాయకులు నయీం, వెంకటేశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

రామారెడ్డి: షబ్బీర్ అలీని రామారెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు, ఓబీసీ సెల్ అధ్యక్షుడు బండి ప్రవీణ్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. మద్దికుంట గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు.

ఇన్సురెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి



రామారెడ్డి(ఎల్లారెడ్డి): స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో పీఎంఎస్‌బీవై ఇన్సురెన్స్ పథకాన్ని ఖాతాదారులు సద్వియోగం చేసుకోవాలని రెడ్డిపేట ఎస్‌బీఐ బ్రాంచి మేనేజర్ స్వామి సూచించారు. ఖాతాదారులు ప్రతి ఏడాది రూ.20 చెల్లిస్తే రూ.2లక్షల బీమా వర్తిస్తుందని తెలిపారు. రెడ్డిపేటకు చెందిన ఖాతాదారుడు సాలవత్‌రాజు ప్రమాదవశాత్తు మృతి చెందగా, బాధిత కుటుంబానికి బ్యాంకు సిబ్బంది రూ.2లక్షల చెక్కును అందజేశారు. బ్యాంక్ మేనేజర్ స్వామి, క్యాషియర్ చేతనకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నిధుల విత్‌డ్రా సమస్యపై వినతి



డీపీవోతో మాట్లాడుతున్న నర్సింలుయాదవ్

భిక్కనూరు: 15వ ఆర్థిక సంఘం నిధుల విత్‌డ్రాలో ఏర్పడిన సాంకేతిక ఇబ్బందులను జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రావుకు సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింలు యాదవ్ సోమవారం విన్నవించారు. ప్రభుత్వం ఈనెల 24న గ్రామపంచాయతీ బ్యాంక్ ఖాతాల్లో జమ చేసిన 15వ ఫైనాన్స్ నిధులను విత్‌డ్రా చేసేందుకు సర్పంచులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. విత్‌డ్రా కోసం మండలపరిషత్ కంప్యూటర్‌లో డిజిటల్ కీని ఉపయోగిస్తే ప్రభుత్వం జమ చేసిన డబ్బులు కనిపించడం లేదని, నిధులు విత్‌డ్రా అయ్యేలా చర్యలు తీసుకోవాలని డీపీవోను కోరారు. ఈ విషయమై డీపీవో స్పందిస్తూ మంగళవారం సాయంత్రం లోగా సాంకేతిక సమస్యను పరిష్కరిస్తామన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం



బీబీపేట: మరమ్మతుల కారణంగా మండల కేంద్రంతోపాటు తుజాల్‌పూర్, యాడారం, శేరిబీబీపేట, మల్కాపూర్, శివారు రాంరెడ్డిపల్లి గ్రామాలకు సోమవారం ఆరు గంటలపాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. వ్యవసాయ భూముల్లోని విద్యుత్‌లైన్ల కింద పెరిగిన చెట్ల కొమ్మల తొలగింపు, జంపరింగ్ సమస్యలను పరిష్కారం, లూజ్ కనెక్షన్లు సరి చేయడం తదితర పనులు చేపట్టినట్లు ఏఈ దివ్యగాయత్రి తెలిపారు. వ్యవసాయ భూములకు విద్యుత్ సమస్య ఉంటే తమను సంప్రదించాలని ఆమె సూచించారు.

ధ్యానం అలవాటు చేసుకోవాలి



ప్రవచనాలు చేస్తున్న వామనాశ్రమ మహాస్వామి

బీబీపేట: మానవ జన్మఎత్తిన ప్రతి ఒక్కరూ భగవంతున్ని ధ్యానించడం అలవాటు చేసుకోవాలని, అప్పుడే మనస్సు ప్రశాంతంగా ఉంటుందని సంస్థాన్ హల్దీపుర వైశ్యకుల గురువు మఠాధిపతి పరమ పూజ్య శ్రీ వామనాశ్రమ మహాస్వామిజీ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దివ్యామృత ప్రవచనాల కార్యక్రమానికి హాజరైన ఆయన భక్తులనుద్దేశించి ప్రవచనాలు చేశారు. మంచి విషయాలు తెలుసుకుంటూ, మంచి పనులు చేస్తూ ఉంటే సంతోషంతో ఉంటామని, మనకు భగవన్నామస్మరణం అవసరమని అన్నారు. ఇతరులకు కీడు తలపెట్టకుండా ఎదుటి వారికి ఎల్లప్పుడూ తోడ్పడాలన్నారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

వారధి ఆధ్వర్యంలో ‘ప్రేరణ’



మాట్లాడుతున్న సేవక్‌కుమార్

పిట్లం(జుక్కల్):బాన్సువాడకు చెందిన వారధి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సాయిగార్డెన్‌లో సోమవారం ‘ప్రేరణ’ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు పాల్గొనగా, వికారాబాద్ జిల్లా పరిగికి చెందిన ప్రముఖ వక్త సేవక్‌కుమార్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. తల్లిదండ్రులు, పెద్దలపట్ల మెలిగే విధానం, చదువు ప్రాముఖ్యత, అలవాట్లు, అభిరుచులు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.మండల విద్యాధికారి దేవీసింగ్, జిల్లా సెక్టోరియల్ అధికారిణి ఉమారాణి, మండల నోడల్ అధికారి రమణారావు, ఆయా పాఠశాలల సిబ్బంది, వారధి స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ



నిజాంసాగర్(జుక్కల్): మండలంలోని ఒడ్డెపల్లిలో ప్రధానరోడ్డు పక్కన అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటు కోసం కాంగ్రెస్ నాయకులు సోమవారం భూమిపూజ చేశారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు గ్రామస్తులు ముందుకు వచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జయప్రదీప్, మల్లికార్జున్, ప్రజా పండరి, బొజ్జ అంజయ్య, రాజారాం, విఠల్‌రెడ్డి, రాములునాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు ఇప్పించాలని వినతి



ఏనుగు రవీందర్‌రెడ్డితో బీడీ కార్మికులు

బాన్సువాడ రూరల్: ఇళ్ల స్థలాలు ఇప్పించాలని కోరుతూ మండలంలోని బోర్లం గ్రామానికి చెందిన బీడీ కార్మికులు ఎంపీటీసీ శ్రావణీదేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఏనుగు రవీందర్‌రెడ్డిని ఆదివారం కలిశారు. 64మంది బీడీ కార్మికులకు గత ప్రభుత్వం ఇంటిస్థలాలను చూపించిందని, ఇండ్లు కట్టుకున్నా నేటికి పట్టాలు ఇవ్వలేదన్నారు. ఏనుగు రవీందర్‌రెడ్డి వెంటనే రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి పట్టాలు ఇప్పించాలని కోరగా, ఆయన సానుకూలంగా స్పందించారు. కలెక్టర్ ద్వారా వీలైనంత త్వరగా పట్టాలు ఇప్పిస్తామని చెప్పడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు గొబ్బూరు జనార్దన్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, మద్దెల చెరు గంగారాం, గడ్డి సాయిలు, అహ్మద్, అర్షద్‌ఖాన్, మంజూర్, బీడీ కార్మికులు పాల్గొన్నారు.

బీఎల్పీ ఆధ్వర్యంలో..

మద్నూర్(జుక్కల్): మండలంలోని పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించాలని బహుజన్ లెఫ్ట్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు నాగేష్ డిమాండ్ చేశారు. ఈమేరకు నాయకులతో కలిసి తహసీల్ కార్యాలయంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. మద్నూర్‌లోని దళితులకు సంబంధించిన భూమిని ఓ వ్యాపారవేత్త ఆక్రమించుకున్నాడని వారు ఆరోపించారు. అధికారులు సర్వే దళితులకు, పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. నాయకులు శాంతమ్మ, విశ్వనాథ్, గౌతమ్, సాయి పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లుల మాఫీ ఏమైంది?

- మండల పరిషత్ సమావేశంలో నిలదీత
- సర్పంచులకు సన్మానం



సర్పంచులతో మండల పరిషత్ సభ్యులు

కామారెడ్డి రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డిసెంబర్ 9 నుంచి ఇళ్లకు సంబంధించి 200 యూనిట్ల లోపు విద్యుత్ బిల్లులు మాఫీ చేస్తామని హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చి నెల రోజులు గడుస్తున్నా ఇప్పటికీ అమలు చేయకపోవడంపై మండల పరిషత్ సభ్యులు విద్యుత్‌శాఖ అధికారులను నిలదీశారు. ఎంపీపీ పిప్పిరి ఆంజనేయులు అధ్యక్షతన సోమవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు మాట్లాడారు. కొత్త ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి డిసెంబర్, జనవరి నెలల కరెంట్ బిల్లులు ఎందుకు వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్‌శాఖ సబ్ ఇంజినీర్ నవీన్ మాట్లాడుతూ.. కరెంట్ బిల్లుల మాఫీపై తమకు ఎలాంటి ఆదేశాలు రాలేవన్నారు. రేషన్‌కార్డులకు సంబంధించి పలు అంశాలపై తహసీల్దార్ జనార్దన్ దృష్టికి తీసుకెళ్లారు. తహసీల్దార్ మాట్లాడుతూ.. ప్రజాపాలన దరఖాస్తు ఫారంలో ప్రత్యేక కాలం లేకపోయినప్పటికీ కొత్తగా రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారిని కూడా పరిగణలోకి తీసుకోవడం జరిగిందన్నారు. వైస్ ఎంపీపీ ఉరుదొండ నరేశ్, జెడ్పీటీసీ చిదుర రమాదేవి, ఎంపీడీవో శంకర్‌నాయక్‌తో పాటు ఎంపీటీసీలు, సర్పంచులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. సర్పంచులకు ఆఖరి సమావేశం కావడంతో వారిని సన్మానించారు.

ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం



ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

లింగంపేట(ఎల్లారెడ్డి): ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు కట్టుబడి ఉన్నారని హర్షిస్తూ ఆయన చిత్రపటానికి మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో సోమవా రం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయ కుడు నారాగౌడ్ మాట్లాడుతూ.. నెలకు ఒక్క రూపాయి జీతం తీసుకుంటూ మిగతా మొత్తాన్ని ప్రతి నెలా ఒకరికి ఇల్లు కట్టించాలని ఎమ్మెల్యే నిర్ణయించడం హర్షణీయమన్నారు. గాంధారి మండలం సర్వాపూర్ గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా, మొదటి జీతంతో బాధిత కుటుంబానికి ఇల్లు కట్టిస్తానని ఎమ్మెల్యే తెలిపారన్నారు. తన వేతనంతోపాటు సొంత డబ్బులను వెచ్చిస్తానని హామీ ఇచ్చారన్నారు. ఎల్లమయ్య, భైరయ్య, జొన్నల రాజు, ఫతియొద్దీన్, ఖుద్దూస్, పాషా, సుప్పాల రాజు, వేణు, శ్రీకాంత్‌రెడ్డి, రవి, గులామ్, ప్రసాద్, మునీర్ పాల్గొన్నారు.

‘రోజ్‌గార్ దివస్’ నిర్వహించాలి

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): ఉపాధి హామీ కూలీలతో ప్రతినెలా రోజ్‌గార్ దివస్ సమావేశాన్ని నిర్వహించాలని ఎంపీడీవో రఘు సూచించారు. మండలంలోని బెజుగం చెరువుతండా శివారులో ఉపాధి హామీ ద్వారా చేపడుతున్న రోడ్డు పనులను ఆయన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు చేపడుతున్న కూలీల హాజరును తనిఖీ చేశారు. అంతకుముందు గ్రామశివారులోని నర్సరీని ఆయన పరిశీలించారు. ఆయనవెంట ఫీల్డ్ అసిస్టెంట్ రాములు,పంచాయతీ కార్యదర్శి అనిత ఉన్నారు.



భద్రాద్రి రాముడి కల్యాణానికి అక్షింతలు



ఎల్లారెడ్డి: భద్రాచల రాముడి కల్యాణానికి వినియోగించే అక్షింతలను ఎల్లారెడ్డి నుంచి మహిళలు పంపారు. సోమవారం పట్టణంలోని విఠలేశ్వర ఆలయంలో శ్రీరాముడి కల్యాణానికి వినియోగించే తలంబ్రాల కోసం వడ్లకు ప్రత్యేకంగా పూజలు చేశారు. అనంతరం వడ్లను ఒలిచి తలంబ్రాలను తయారు చేశారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

దోమకొండ/పిట్లం: జాతీయ బీసీ సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను పిట్ల, దొమకొండ మండల కేంద్రాల్లో సోమవారం ఆవిష్కరించారు. దోమకొండలో సంఘం జిల్లా అధ్యక్షుడు సాప శ్రీనివాస్, పిట్లంలో మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారాం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీ బీబీ పాటిల్, మాజీ జెడ్పీ చైర్మన్ దఫేదార్ రాజు, మాజీ ఎమ్మెల్యే హన్మంత్ సింధే తదితరులు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో దోమకొండ జెడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, ఎంపీపీ కానుగంటి శారద, సర్పంచ్ నల్లపు అంజలి, శివరాంమందిర్ ఆలయ కమిటీ చైర్మన్ అబ్రబోయిన రాజు, జిల్లా సహాయ కార్యదర్శి బాలకృష్ణ, కామారెడ్డి పట్టణ అధ్యక్షుడు జొర్రిగల నర్సయ్య, దోమకొండ కాంగ్రెస్ నాయకులు సీతారాం మధు, గంగారాములు,షేక్ అఫీజ్, వార్డు సభ్యులు బొమ్మెర శ్రీను, సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కుమ్మరి యాదగిరి, పిట్ల మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు వాసరి రమేశ్, జెడ్పీటీసీ అరికెల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు విజయ్, రజనీకాంత్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, బీసీ సంఘం మండల అధ్యక్షుడు లక్ష్మణ్ పాల్గొన్నారు.



దోమకొండలో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

సంక్షిప్తం

టాలెంట్ టెస్ట్

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని ఉన్నతపాఠశాల విద్యార్థులకు పీఆర్టీయూ టీఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఇంగ్లిష్ భాషపై టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటి, రెండో బహుమతులు ఎర్రపహాడ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గంగోత్రి, నిషాత్ పర్వీన్ అందుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సంగారెడ్డి, గైడ్‌టీచర్ ఇందిర, పీఆర్టీయూ టీఎస్ నాయకులు ఆర్‌సీ రెడ్డి, సంగాగౌడ్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ను వీడే ప్రసక్తే లేదు

బాన్సువాడ : బీఆర్‌ఎస్‌కు చెందిన కౌన్సిలర్లు పార్టీని వీడనున్నట్లు జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, వైస్ చైర్మన్ జుబేర్ అన్నారు. మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి మున్సిపాలిటీని రూ.600 కోట్లతో అభివృద్ధి చేశారని, అర్హులందరికీ డబుల్‌బెడ్ రూం ఇళ్లు ఇచ్చారన్నారు. బాన్సువాడ అభివృద్ధి ప్రదాత పోచారం శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలోనే ప్రతి కౌన్సిలర్ ప్రజా సేవ చేస్తున్నారన్నారు. బీఆర్‌ఎస్ పార్టీలోనే కౌన్సిలర్లు కొనసాగుతారని వారు అన్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): మండలంలోని మాచాపూర్‌లో బృహత్ ప్రకృతి వనాన్ని కబ్జా చేస్తున్న జప్తి జాన్కంపల్లికి చెందిన శంకర్‌పై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు మహేందర్‌కు గ్రామస్తులు సోమవారం వినతిపత్రం అందజేశారు.

ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

కామారెడ్డి టౌన్: పేదలకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్‌రాములు డిమాండ్ చేశారు. ఈ మేరకు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. సంఘం జిల్లా కార్యదర్శి నర్సింలు, నాయకులు సుధాకర్, మధు, దర్శన్, నర్సవ్వ, చంద్రకళ, జయలక్ష్మి, ఫర్జానా, రాధ తదితరులు పాల్గొన్నారు.

మంచి గ్రేడింగ్ సాధించాలి

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): పదో తరగతిలో విద్యార్థులు మంచి గ్రేడ్‌ను సాధించాలని ఎంఈవో వెంకటేశం అన్నారు. ఎల్లారెడ్డి పట్టణంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాల పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపల్ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలి

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): జిల్లా మత్స్య సహకార సంఘం డైరెక్టర్ సాయిలు మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావును హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. నియోకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. ఎమ్మెల్యేను కలిసినవారిలో జిల్లా మత్స్య సహకార సంఘం డైరెక్టర్ సాయిలు, మండల కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్, ఇమామ్, గులాం, విక్రమ్ ఉన్నారు.

స్కూల్‌కు కార్పెట్ బహూకరణ

భిక్కనూరు: మండలంలోని బస్వాపూర్ ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన లంబడి స్వామి యువసేన ఆధ్వర్యంలో కార్పెట్‌ను బహూకరించారు. యువసేన ప్రతినిధులు తుడుం భూషణం, వంక కిరణ్, తుడుం ప్రేమ్‌కుమార్, నమిలిగారి స్వామి, రామగల్ల వినయ్, మేకల రవి, రామగల్ల పోచయ్య, సోహైల్, వంక వరుణ్, జాన్, సందీప్, అక్షయ్ పాల్గొన్నారు.

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

కామారెడ్డి & ఎల్లారెడ్డి

96034 62494
99122 20764

Office mail : nzbadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.

బాన్సువాడ: యం. మధుసూధన్ : 9951027699
ఎల్లారెడ్డి: డి. యల్. ఎన్. గౌడ్ : 6300453108
కామారెడ్డి : కె. రాజు : 9949699861
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899